***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 14 ఏప్రిల్, 2020.**

**సామాజిక న్యాయ సాధనకు పునరంకితం అవుదాం**
**అంబేద్కర్ జయంతి సభలో వామపక్షాలు ప్రతిజ్ఞ**

భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని సిపియం, సిపిఐ పార్టీలు ఈ రోజు ఉదయం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి సిపియం రాష్ట్ర కార్యదర్శి పి. మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్‌లు పూలమాలవేసి అంజలి ఘటించారు.

సిపియం రాష్ట్ర కార్యదర్శి పి మధు మాట్లాడుతూ దేశంలో 70 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం కూడా సామాజిక న్యాయం దళితులు, బలహీన వర్గాలకు నేటికీ అందుబాటులో లేదు. ఒకవైపు సామాజిక న్యాయానికి అన్యాయం జరుగుతూ వుంది. మరోవైపు కార్మికుల, కర్షకుల యొక్క దోపిడి కూడా తీవ్రం అవుతున్నది. అందుకని మనం వర్గ కలయికపై ఆధారపడి ఈ సామాజిక న్యాయాన్ని సాధించడానికి కృషి చేయాలి. అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురష్కరించుకుని సామాజిక న్యాయం కోసం, ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించు కోటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ పూనాలి. అంబేద్కర్ తన జీవిత కాలంలో పోరాడిన ఆశయాల సాధనకు పునరంకితం అవుదాము.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్ మాట్లాడుతూ దేశంలో ఈ రోజు పేద, మధ్యతరగతి నుంచి ప్రజలందరూ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అందరికీ ఆరోగ్యం, అందరికీ ఆహారం. ప్రపంచ వ్యాప్తంగా కరోనా నేపధ్యంలో ఈ సమస్యలు అన్ని దేశాలను చుట్టుముడుతున్నాయి. ఈ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో పోరాడి వాటి మెడలు వంచాల్సివుంది. డా॥ బి ఆర్ అంబేద్కర్ ఆశించిన అందరం బ్రతికే హక్కు కోసం పోరాడుదాం.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ వామపక్షాలు దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకికి రాజ్యాంగాన్ని కాపాడుకోవటానికి ఉమ్మడిగా పోరాడుతున్నాయి. కరోనా నేపథ్యంలో భవిష్యత్‌లో కార్మిక సంక్షోభం వచ్చే అవకాశం ఉంది. అంబేద్కర్ చెప్పిన ప్రభుత్వరంగ పరిరక్షణ ఇప్పుడు ప్రధానంగా ముందుకు వచ్చింది. ప్రపంచంలో కరోనా వైరస్‌ను కట్టడి చేయటంలో పెట్టుబడిదారీ దేశాలు గిలగిల లాడుతుండగా, సోషలిస్టు దేశాలు అత్యంత సమర్ధవంతంగా ముందుకు వెళ్తున్నాయి. దానికి కారణం సోషలిస్టు దేశాలలో వైద్యం ప్రభుత్వ ఆధ్వర్యంలో వుండగా, పెట్టుబడిదారీ దేశాలలో వైద్యం ప్రయివేటు రంగంలో వుండటమేనని బూర్జువా మీడియా సైతం కొనియాడుతున్నది. ప్రపంచం అంతా సోషలిజం ప్రాధాన్యతను గుర్తించాల్సిన అవసరం నేడు ఏర్పడిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, సిహెచ్ బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి మురళీకృష్ణ, జె. జయరాం, కృష్ణా జిల్లా నాయకులు డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్, ఎన్.సి.హెచ్. శ్రీనివాస్, బోజెడ్ల నాగేశ్వరరావు, యం.బి.వి.కె.నుండి యు.వి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి